# ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి

గద్వాల, అక్టోబర్2: వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. నల్లకుంటలో నిర్మించిన వాల్మీకి కమ్యూనిటీ హాల్‌ను సోమవారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహంతో కలిసి ఎమ్మెల్యే బండ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా మాటాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.కోటి నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఏ ఒక్కరూ వాల్మీకీ బోయల సమస్యలను పట్టించుకోలేదని, గత పాలకులు వీరిని ఓటుబ్యాంకుగా ఉపయోగించుకున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని చెప్పారని అన్నారు. చెల్లప్ప కమిటీ ద్వారా శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే, కేంద్రం ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.



నల్లకుంటలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**వాల్మీకులకు అండగా ప్రభుత్వం..**

వాల్మీకులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని గద్వాల ఎమ్మెల్యేతో పాటు తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఐజలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు ఎంతగానో కృషి చేశాడన్నారు. అంతకుముందు వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యేలు పూలమాల వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, జెడ్పీవైస్ చైర్మన్ సరోజమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీ శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, రామకృష్ణ, కోటేశ్, రమేశ్‌నాయుడు, రామాంజనేయులు ఉన్నారు.

**పార్టీలో చేరికలు..**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గట్టు మండలం ఎల్లందొడ్డికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు,నర్సన్నగౌడ్, బీసన్న, తిమ్మప్ప, లక్ష్మన్న, రమేశ్, సురేశ్, రాముడు, రామకృష్ణగాండ్ల, హనుమంతు, మరి కొందరు కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గోవిందు, చిన్నయ్య ఉన్నారు.

## వ్యవసాయ న్యాయసలహా కేంద్రం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న కవితాదేవి

గట్టు, అక్టోబర్ 2: చైతన్యంతో భిన్నంగా ఆలోచించి సాగుచేస్తే వ్యవసాయంలో రైతే రాజు అని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ గంటా కవితాదేవి అభిప్రాయపడ్డారు. స్థానిక రైతువేదికలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులనుద్దేశించి మాట్లాడారు. బంగారం కొనేటప్పుడు ఏవిధంగా రసీదు తీసుకుంటామో, అలాగే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొన్నప్పుడు కూడా రసీదు తీసుకోవాలని చెప్పారు. పొలాలు కొనేటప్పుడు కూడా పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, రికార్డులు పరిశీలించిన తరువాతనే కొనుగోలు చేయాలని చెప్పారు. తెల్లకాగితాల మీద రాసుకునే క్రయ,విక్రయాలకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి, ఎస్సై నందికర్, పబ్లిక్ ప్రాస్యిక్యూటర్(పీపీ) గట్టు యుగంధర్, వ్యవసాయాధికారులు శ్రీలత, రాజశేఖర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేందర్, న్యాయవాదులు వరలక్ష్మి, మోనయ్య పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



జిల్లాకేంద్రంలో కోర్టు పరిసరాలను శుభ్రం చేస్తున్న న్యాయమూర్తులు

గద్వాల అర్బన్, అక్టోబర్ 2: మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.కుషా పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో హైకోర్టు ఆదేశానుసారం స్వచ్ఛ భారత్ దివస్ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు అనిరోజ్ క్రిష్టియన్, ప్రభాకర్, నేరెళ్ల వెంకట హైమ పూజిత, ఉదయ్‌నాయక్, బార్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, ఆది మల్లారెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఇస్మాయిల్, ఖాజామైనుద్దీన్, వెంకటేశ్వర్ రెడ్డి, పూజారి శ్రీధర్ ఉన్నారు.

## అందరూ బాధ్యతగా వ్యవహరించాలి

అలంపూర్, అక్టోబర్ 2: ఇంటితో పాటు పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత అని అలంపూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కవిత అన్నారు. గాంధీ జయంతి సందర్భం గా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. అంతకుముందు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్జి కవిత, ఏజీపీ క్యాతూరు నర్సిం హ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, గజేంద్రగౌడ్, వెంకటేశ్, లోక్ అదాలత్ ఇన్‌చార్జ్ సాయితేజ కోర్టు సిబ్బంది, ఎస్సై రమేశ్ ఉన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, కౌన్సిలర్ సుదర్శన్‌గౌడ్, అల్లాబకాశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తాసీల్దార్ కార్యాలయం వద్ద, గాంధీచౌక్ వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు.

## చెనుగోనిపల్లిలో ఇంటింటి ప్రచారం

గద్వాల రూరల్, అక్టోబర్ 2: గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సీఎం కేసీఆర్‌కే సాధ్యమని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెనుగోనిపల్లిలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు మేలు చేసేలా పాలన చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సంజీవులు, సర్పంచ్ అనంతమ్మ, ఎంపీటీసీ సరోజమ్మ, ఉప సర్పంచ్ కురుమన్న, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేశ్‌నాయుడు, అనంతరెడ్డి, రాజారెడ్డి, ఆంజనేయులు, అశోక్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్, సవారన్న, గంగన్న, వెంకట్రాములు, ఈదన్న, విఠల్, మన్యం, శాంత్‌రాజ్, నీలేశ్వర్‌రెడ్డి, మన్యస్వామి, గోపాల్, కృష్ణ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలు



బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలతో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

గద్వాల రూరల్, అక్టోబర్ 2: మహిళా సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే సతీమణి బూరెడ్డిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని లత్తీపురం, ములకలపల్లి, అనంతపురం గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి బండ్ల జ్యోతి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. చేరిన వారిలో శారద, అనురాధ, పవిత్ర, పద్మ, మహేశ్వరి, సుశీలమ్మ, రాములమ్మ, గోవిందమ్మ, షభానాబేగం, రాధమ్మ, కవిత, రజియాబేగం ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సంగీత, రాధ ఉన్నారు.

## మహిళలకు పెద్దన్న సీఎం కేసీఆర్

గద్వాల అర్బన్ అక్టోబర్ 2: తెలంగాణలో మహిళలకు సీఎం కేసీఆర్ పెద్దన్నగా మారారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గర్భిణుల సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు, ఆయన సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. 200 మందికి సీమంతం కానుక అందజేశారు.

## క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే బండ్ల

గద్వాల అర్బన్, అక్టోబర్ 2: రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్, ఖేలో ఇండియా ఉమెన్ లీగ్ అథ్లెటిక్స్ 14వ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గద్వాల క్రీడాకారులు ఏడు పతకాలు సాధించారు. దీంతో సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పతకాలు సాధించిన దినేశ్,వీరేశ్,నవీన్, వెంకటేశ్వర, అశోక్, రాముడు, అశోక్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువాతో సన్మానించారు. భవిష్యత్‌లో జాతీయస్థాయిలో రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ తిమ్మప్ప, మున్సిపల్ చైర్మన్ కేశవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీను ఉన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

గద్వాల టౌన్, అక్టోబర్ 2: రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జిల్లా విద్యార్థులు ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లాలో సెప్టెంబర్ 24న నిర్వహించిన పోటీల్లో అండర్ 19 విభాగంలో అమూల్య, ప్రీతి, భువనేశ్వర్ ప్రసాద్ ప్రతిభ కనబరిచారు. ఈనెల 6 నుంచి 8వరకు రాజస్థాన్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా వీరిని సోమవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ జితేందర్, షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి మంజునాథ్, క్రికెట్ కోచ్ శ్రీనివాసులు, పీఈటీ రాజేందర్ అభినందించారు.

## ఆర్డీఎస్‌కు 6,658 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అయిజ, అక్టోబర్ 2: కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. సోమవారం 6,658 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 6,200 క్యూసెక్కులు నమోదైంది. ఎగువ నుంచి వచ్చే వరద ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి చేరుతోంది. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 458 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు కర్ణాటక ఆర్డీఎస్ డీఈ శాంతరాజు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.8 అడుగుల మేర నీటిమట్టం ఉందన్నారు. కర్ణాటకలోని టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో 1,150 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 9,715 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 54.964 టీఎంసీల నీటినిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి, ప్రస్తుతం 1617.64 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు టీబీ డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

## హైలెవల్ వంతెన పనుల పరిశీలన

అయిజ, అక్టోబర్ 2: పట్టణంలోని పెద్దవాగుపై నిర్మిస్తున్న హై లెవల్ వంతెన నిర్మాణం పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ డీఈ కిరణ్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సోమవారం పెద్దవాగుపై నిర్మిస్తున్న వంతెన స్లాబ్ పనులను డీఈ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ .. అయిజ పట్టణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నాలుగు లైన్లతో హై లెవల్ వంతెన పనులను రూ.5.70 కోట్ల వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. 5 పిల్లర్లు, 2 అబట్‌మెంట్లతో వంతెన పనులు వేగిరంగా జరుగుతున్నాయన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. డిసెంబర్ చివరి నాటికి వంతెనపై రాకపోకలకు అనుమతి ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈ మహేశ్, ఎల్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ మేనేజర్ రాఘవేంద్రరెడ్డి, సూపర్‌వైజర్ కౌసిక్ పాల్గొన్నారు.

**PUBLIC CAUTION NOTICE**

The General public is hereby informed that my client Sri.Boya Shankar S/o Boya Hanumanth, aged about 42 years, occ: Former R/o Nagardoddi village, Maldakal Mandal, Jogulamba Gadwal District, is intending to purchase "all that the agricultural land admeasuring to an extent of 0.03 gts in Sy. No.100/2 from out of ac. 0.17 gunts situated at Maldkal village and Mandal, Jogulamba Gadwal District, from Bekku Maldakal S/o Bekku Thimaiah aged about 36 years, occ: former, R/o H.No.9-5/1, Post office colony, Maldakal Village and Mandal, Jogulamba Gadwal District, and his family members. This is ancestors property. My client intends to get a sale deed Registered in his favour, or of his nominees w.r.t. the above said land soon. Any persons/institutions/banks having any objection/claim in respect of the said transaction/property may contact the undersigned with all documentary or other proofs within all seven days from today. Any claims/objections etc will not be entertained thereafter and my client would go for the registration of the said sale Deed.

**M/s.DILIP KUMAR(19012)**
Advocate,
H.No.9-7-328, East Maruti Nagar,
Champapet,Hyderabad
Ph: 9440106402

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **MOHAMMED SADIQ ALI,** S/o **MOHAMMED MOULNA,** M/o **FATHIMA BEGUM** , DOB 24-06-1984 , R/o H.No. 6-4-25, Hanuman Pura, Mahabubnagar, My father old name is **GULAM MOHA MMED** & mother Old Name is **SAYEEDA KHATOON** DOB is 06-08-1975. I, have changed father & mother name as **MOHAMMED MOULANA** M/o, **FATHIMA BEGUM** correct Date of Birth is **24/06/1984.**

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

**NT-310380-AII**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794